

# మనం

తూర్పు పశ్చిమ, జిల్లాలు

శనివారం
19-07- 2025

4 పేజీలు




## ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా పవన్ కుమార్



**పాలకొల్లు, జూలై 18,మనం ప్రతినిధి :** ప గో జిల్లా, పాలకొల్లు:ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలకొల్లు పూలపల్లి గ్రామానికి చెందిన పివిఎల్ఎం పవనకుమార్ ఎంపికయ్యారు. గురువారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర స్థాయి సమావేశం ఒంగోలు లో నీ లింగం భవన్ నందు జరిగింది . గతం లో 2009 నుండి 2013 వరకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా పనిచేసినట్లు, మరలా ఇప్పుడు రాష్ట్ర స్థాయి పదవీ రావడం మరింత బాధ్యతను పెంచిందని ఆయన తెలిపారు.జిల్లా లో ఉన్న నిరుద్యోగ యువత సమస్యల పై తనవంతు కృషి చేస్తానని , పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.తనకు రాష్ట్ర కార్యవర్గ చోటు కల్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య కి ,ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరుచూరి రాజేంద్ర కి, ప గో జిల్లా సీపీఐ కార్యదర్శి కోనాల భీమారావు గారికి ,జిల్లా ఎఐఎస్ఎఫ్ విద్యార్ధి సంఘ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## తెదేపా కార్యాలయం లో జరిగిన సమావేశం లో పాల్గొన్న పరిశీలకుడు ఏకగ్రీవంగా పట్టణ వార్డు ఎన్నికలు





**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 18(మనం న్యూస్)**స్థానిక పట్టణం లో శుక్రవారం 1వ నుండి 11వ వార్డుల వరకు పార్టీ సంస్థాగత ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కైకలూరు ఏ ఎం సి చైర్మన్ నియోజకవర్గం పరిశీలకుడు పెన్మెత్స త్రినాధరాజు పాల్గొన్నారు పట్టణంలో నాయకులు కార్యకర్తలు క్రమశిక్షణ గా ఉన్నారని వార్డు కమిటీలు ఏకగ్రీవంగా జరగడం సంతోషకరమని ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో నామినేట్ పదవులు కూడా ఏ విభేదాలు లేకుండా నాయకులు అందరూ కూర్చుని సమిష్టిగా నిర్ణయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు రాష్ట్ర బి.సి కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరావు కౌన్సిలర్ తెలగారపు జ్యోతి పరిమి సత్యనారాయణ మాజీ అధ్యక్షులు రావూరి కృష్ణపాతూరి అంబేద్కర్ పెనుమర్తి రామ్ కుమార్ మద్దిపాటి నాగేశ్వరావు బొబ్బర రాజ్ పాల్,చెరుకూరి శ్రీధర్ గుమ్మడి ప్రసాద్ అల్లూరి రామకృష్ణ షేక్ యాకుబ్ తూటికుంట దుర్గారావు కోనేటి చంటి నంగులూరి జగత్ కుమార్ గెడా సుబ్రహ్మణ్యం కంచర్ల బుల్లియ్య కొంచాడ ప్రసాద్ దుర్గేష్ తెలగారపు సాయి ఇతర 29 వార్డు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

# అక్రమ గ్రావెల్ తరలింపు పై దాడులు



రాజమహేంద్రవరం రూరల్ జూలై 18 మనం ప్రతినిధి : తూర్పు గోదావరి జిల్లా, కొండగుంటూరు గ్రామ పరిధిలో గల ప్రభుత్వ భూములలో సర్వే నెంబర్:642 నందు జరుగుచున్న అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై 18 వ తారీకు అనగా శుక్రవారం న జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి, డి .ఫణి భూషణ్ రెడ్డి గారు మరియు వారి క్షేత్ర స్థాయి సిబ్బంది,రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అధికారులు అక్రమ త్రవ్వకాలలో పాల్గొన్న ఒక టాటా హిటాచి పొక్లైన్ ను మరియు గ్రావెల్ లోడు కలిగిన మూడు టిప్పర్లను సీజ్ చేసి తదుపరి చర్యలు తీసుకొను పర్యంతం స్థానిక రెవెన్యూ అధికారి, కొండగుంటూరు వారికి స్వాధీనపరచడమైనది. అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు చేపట్టిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకొనబడతాయని అధికారులు తెలిపి యున్నారు. తనిఖీలో మైనింగ్ శాఖ అధికారులైన అసిస్టెంట్ జియోలజిస్ట్ జి.విఘ్నేశ్వరుడు, రాయల్టీ ఇన్స్పెక్టర్ డి.జ్యోతిర్మయి, టెక్నికల్ అసిస్టెంట్ కె.మనీషా మరియు రెవెన్యూ శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంభ, గ్రామ రెవెన్యూ అధికారి( కొండగుంటూరు) తదితరులు పాల్గొన్నారు.



# మురాయిస్తున్న ఆర్టీసీ బస్సులు

**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 18(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఏలూరు వైపు వెళుతూ జంగారెడ్డిగూడెం మండలం గుర్రాయిగూడెం సమీపంలో మురాయించింది బస్సు నిలిచిపోవడంతో ప్రయాణికులు రోడ్డుపై వేచి చూస్తున్నారు జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన బస్సులు తరచూ ఆగిపోతున్నాయని ప్రయాణికులు మండిపడుతున్నారు డిపోలో కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను నడిపించాలని కోరుతున్నారు ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని తగు సంస్థకు ప్రయాణికులు కోరుకుంటున్నారు

# గోకవరంలో ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం

## ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

**జగ్గంపేట / గోకవరం జులై 18, మనం న్యూస్ :** ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గోకవరం గ్రామంలో శుక్రవారం ఉద్యాన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పామ్ ఆయిల్ కంపెనీ వారి ఆధ్వర్యంలో గ్రామం లోని రైతులకు పామ్ ఆయిల్ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక సంఖ్యలో పామ్ ఆయిల్ పంట సాగు చేసే నియోజకవర్గంలో జగ్గంపేట నియోజకవర్గం ముందు వరుసలో ఉంటుందని, ఇక్కడి రైతులు పామ్ ఆయిల్ సాగులో చాలా అనుభవం కలిగిన వారిని తెలియచేసారు. మిగిలిన రైతులు కూడా పామ్ ఆయిల్ సాగు చేస్తూ మంచి ఆదాయం పొందాలని ఆకాంక్షించారు. పామ్ ఆయిల్ పంట రైతులకు 100 సంవత్సరాలు ఫలాశయం ఇచ్చే పంట అని, రాబోవు కాలంలో గోకవరం మండలంలో నీటి పారుదలకు సంబంధించి భూపతిపాలెం, ముసురిమిల్లి, సురంపాలెం ప్రాజెక్ట్ లను అనుసంధానం చేస్తామని తద్వారా నీటి సమస్య లేకుండా చేస్తామని తెలియజేశారు. పెద్దాపురం ఫ్యాక్టరీ పరిధిలో రైతులు అందరూ మంచి సదుపాయాలు పొందుతున్నారని చెప్పారు. పతంజలి సంస్థ ప్లాంటేషన్ విభాగాధిపతి అయిన వి పట్టాభిరామి రెడ్డి, ప్రసంగిస్తూ పతంజలి యాజమాన్యం ఎల్లప్పుడూ రైతు శ్రేయస్సునే కోరుకుంటుందని, రైతులకు సేవ చేయటంలో లాభాపేక్షకు పోకుండా ఎన్నో నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోందని తెలియజేశారు. ఈ పంట వలన రైతులు ఆర్థికంగా సుస్థిరత సాధించడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న ప్రతి రైతు విదేశీ



మారకనిల్వలు కాపాడుతూ దేశానికి సేవ చేస్తున్నారని చెప్పారు. జిల్లా ఉద్యాన అధికారి ఎన్ మల్లికార్జునరావు ప్రసంగిస్తూ దేశంలో పామ్ ఆయిల్ సాగులో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంటుందని, ఈ పంట వల్ల చాలా మంది రైతులు లబ్ధి పొందుతున్నారని తెలియజేశారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ రాయితీలను గురించి వివరించారు. దేశంలో పామాయిల్ వినియోగంలో పోలిస్తే పండించే పంట 25%కు మించట్లేదని అందువలన పామ్ ఆయిల్ పంట అవసరం దేశానికి ఎక్కువగా ఉందని తెలియజేశారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏఎస్ ప్రకాష్ ప్రసంగిస్తూ పామ్ ఆయిల్ తోటల సాగులో గోకవరం మండలం లోని రైతులు అత్యధిక సంఖ్యలో ఆసక్తి చూపిస్తున్నారని, అధిక సంఖ్యలో రైతులు 30 నెలలకే గెలలు కొడుతున్నారని, క్రొత్త విధానాలు అవలంబించడం, సాగులో యాంత్రీకరణ పద్దతులు తీసుకురావటం వలన రైతులు అత్యధిక ఆదాయం పొందుతున్నారని మరియు ఇక్కడి సారవంతమైన నేలలు పామ్ ఆయిల్ పంటకు అత్యంత అనుకూలంగా ఉంటాయి అని చెప్పారు అదేవిధంగా పామ్ ఆయిల్ పంట అందరి రైతులకు అనుకూలమైన పంట అని, మన సంస్థ పరిధిలో అర్ధ ఎకరా రైతు నుండి 100 ఎకరాలు పైబడి సాగు చేస్తున్న రైతులు ఉన్నారని



తెలియజేశారు. హార్టికల్చర్ అధికారి శ్రీమతి %ూ% రిని గారు మాట్లాడుతూ కోరుకొం డ, గోకవరం మరియు సీతానగరం మండలాల్లో150 హెక్టార్లలో పామ్ ఆయిల్ మొక్కలు ప్రస్తుత 2025 - 26 సంవత్సరంలో నాటి ఉన్నారని, ప్రభుత్వం1 హెక్టార్లలో మొక్కలు కు 29000 రూపాయలు, ఎరువులు రూపంలో మొదటి నాలుగు సంవత్సరాలకు 21000 రూపాయలు అందచేస్తున్నదని మరియు అంతరపంటల రూపంలో మరియొక 21000 రూపాయలు అందచేస్తోందని చెప్పారు. వివిధ రకములైన ప్రోత్సాహకాలు మరియు సూక్ష్మ సేద్యం లో ఇస్తున్న రాయితీలు గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా డ్రిప్ ద్వారా తోటకు ఎరువులు పెట్టుట వలన ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో గోకవరం విశాల సహకార పరపతి సంఘం గాజింగం సత్యనారాయణ, జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భారత్,పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ డీఎస్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ కె కార్తీక్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి డి ఉమామహేశ్వరరావు , ఫీల్డ్ సూపర్వైజర్ ఎస్ శివ, పతంజలి కంపెనీ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో పామ్ఆయిల్ రైతులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మల సిఫార్సులు అందక నిలిచిన 6 సొసైటీల త్రిసభ్య కమిటీల నియామక ప్రక్రియ

**పాలకొల్లు, జూలై 18,మనం ప్రతినిధి :** జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పాలకొల్లు బ్రాంచ్ పరిధిలో మంత్రి నిమ్మల సిఫార్సులు అందక 6 సొసైటీల త్రిసభ్య కమిటీల నియామక ప్రక్రియ నిలిచి పోయింది. దీంతో ఈ 6 సొసైటీల త్రిసభ్య కమిటీల నియామక ప్రక్రియ పెండింగ్లో పెట్టినట్లు తెలుస్తోంది. ఆగర్రు సొసైటీ విషయానికొస్తే గతంలో ఇదే సొసైటీకి మేడిది జాన్ డేవిడ్ రాజు అధ్యక్షునిగా సేవలందించారు. ఇప్పుడు కూడా త్రీ మెన్ కమిటీ చైర్పర్సన్ గా ఆకాశం కల్పించాలని ఆయన మంత్రి నిమ్మలను కోరినట్లు తెలిసింది. ఇదే సొసైటీలో సభ్యత్వం ఉన్న నిమ్మల నాగేంద్ర విజయ సారథి కూడా ఈ సొసైటీ కి తనకు ఈసారి త్రిమేన్ కమిటీ చైర్ పర్సన్ గా అవకాశం కల్పించాలని మంత్రి నిమ్మలను కోరినట్లు తెలిసింది. దీంతో ఈ సొసైటీ త్రిమేన్ కమిటీ చైర్ పెర్సిన్ నియామక ప్రక్రియను నిలిచినట్లు తెలిసింది. అదేవిధంగా జిన్నూరు, పెనుమదం, వాళమర్రు సిరగారపల్లి, బూరుగుపల్లి, సొసైటీల త్రి మెన్ కమిటీ చైర్ పర్సన్ ల నియామకం కూడా పెండింగ్లో పడ్డట్టు తెలిసింది. ఈ గ్రామాల్లో సొసైటీ ల్లో కూడా ఇద్దరు చొప్పున చైర్పర్సన్ల కోసం మంత్రి నిమ్మల వద్ద ప్రతిపాదనలు పెట్టినట్లు తెలిసింది. కొన్నిచోట్ల కూటమి పార్టీలో మిగిలిన పార్టీలకు కూడా అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిసింది. దీంతో జాప్యం అనివార్య మైనట్లు తెల్సింది.ఏది ఏమైనప్పటికీ రెండో లిస్టులో కానీ ఎవరికి త్రి మెన్ కమిటీ చైర్ పర్సన్ పదవి దక్కుతుందనేది తేలాల్సి ఉంది.

# ఆచంట నియోజకవర్గం లో దారుణంగా ఇసుక దోపిడీ

## మాజీ మంత్రి చెరుకువాడ రంగనాథ రాజు.

## బాబు షూరిటీ మోసం - గ్యారంటీ

## నారుమడులు వేసుకోవడానికి రైతులకు నీరు అందించలేని అసమర్ధ కూటమి ప్రభుత్వం.

## మహిళల్ని, రైతుల్ని, విద్యార్థులని, కార్మికులని, ఘోరంగా మోసం చేసిన కూటమి ప్రభుత్వం.

**పోడూరు జులై 18 మనం న్యూస్ :** ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసి నాయకులు వారి సొంత లాభానికి ఆచంట నియోజకవర్గంలో దారుణంగా ఇసుక దోపిడీ చేసి,అడ్డగోలుగా సంపాదిస్తున్నారని,వైయస్సార్సీపి ఆచంట నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీమంత్రి చెరకు ఒడ శ్రీ రంగనాథరాజు తీవ్రస్థాయిలో విమర్శించారు.శుక్రవారం తూర్పు పాలెం పార్టీ కార్యాలయంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం శ్రీ రంగనాథరాజు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి జిల్లా పార్టీ అధ్యక్షులు,ముదునూరి ప్రసాద్ రాజు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు, ఆచంట నియోజకవర్గం పరిశీలకులు ఖండవల్లి వాసు,శాసనమండలి సభ్యులు కవురు శ్రీనివాస్, గూడూరి ఉమాబాల,హాజరయ్యారు ఈ సందర్భంగా చెరకువాడ శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు నోటి నుంచి వచ్చే హామీలను ప్రజలు నమ్మరని తెలిసి,జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ని వెంట తీసుకుని వచ్చి బాండు పేపర్లపై ఇద్దరూ సంతకాలు చేసి ఇచ్చి మరి సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా మోసం చేశారని అన్నారు.నిండుకుండలా గోదావరి ప్రవహిస్తుంటే కనీసం రైతులు నారుమడులు వేసుకోవడానికి నీరు అందించలేని అసమర్ధ ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు.ప్రస్తుత కూటమి నాయకుల్లాగా నాడు వైఎస్ఆర్సిపి అధికారంలో ఉండగా ఒక్క వైసిపి కార్యకర్త కూడా



ఆడబిడ్డనిది,రైతులకు 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం వంటి పథకాలు ఇంతవరకు అమలుకు నోచుకోలేదని,అరా కోరగా తల్లికి వందనం, ఉచిత గ్యాస్ మట్టికి అమలు చేసి ప్రజల నోట్లో మట్టి కొట్టారని, అంతేకాకుండా 18500 కోట్ల విద్యుత్ భారం సంవత్సర కాలంలో ప్రజలపై వేశారని, 4500 కోట్లు ఆరోగ్యశ్రీ బకాయిలను ఎగవేసి పేదవాడికి వైద్యం అందకుండా చేశారని అన్నారు.ధాన్యం

అవినీతి చెయ్యలేదని, అలాంటిది నేడు బయట నుంచి వచ్చిన వ్యక్తులు ఇక్కడ ఇసుక దోపిడీ చేస్తున్నారని,ఎక్కడబడితే అక్కడ ఆచంట నియోజకవర్గంలో గుట్టలు గుట్టలుగా ఇసుకను పోసి సంతలో కూరగాయల్ల అమ్మేసుకుంటున్నారని తెలిపారు.త్వరలోనే గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు నూతన కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలుగుపేతానికి కృషి చేస్తానని అన్నారు.తదనంతరం ప్రసాద్ రాజు, కవురు శ్రీనివాస్,ఖండవల్లి వాసు,మురళీకృష్ణంరాజు,ఉమాబాల మాట్లాడుతూ,అధికారం ఉన్న లేకపోయినా ప్రజల పక్షాన పోరాటడమే జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని,ఆయన బాటలోనే వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఎటువంటి పోరాటాల కైనా సిద్ధమని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి ఏడాది కాలం పూర్తి కావస్తున్నప్పటికీ మహిళలకి విద్యార్థులకి రైతులకి కార్మికులకి తీరని అన్యాయం చేశారని విమర్శించారు.ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చి అప్పు చేయకుండా సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేస్తానని మాయ మాటలు చెప్పి అసెంబ్లీ సాక్షిగా సూపర్ శిక్ష హామీలను చూస్తుంటే భయమేస్తుంది అన్న పిరికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని విమర్శించారు.చంద్రబాబు మోసం చేసిన పథకాలలో, నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు, ఉచిత బస్సు,18 సంవత్సరాలు దాటిన మహిళలకు 1500 రూపాయల అమ్మిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని ప్రగల్భాలు పలికి ధాన్యం అమ్మి మూడు నెలలు కావస్తున్నా ఇంకా 6000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయకుండా రైతులు వ్యవసాయం చేయడానికి వీలు లేకుండా చేశారని తెలిపారు.సూపర్ సిక్స్ హామీలను ఇంతవరకు రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయలేదు కానీ 13 నెలల కూటమి ప్రభుత్వ పరిపాలనలో ఒక లక్ష 74 వేల కోట్ల రూపాయలను అప్పు చేసి రికార్డు సృష్టించారని విమర్శించారు. ఇలా చెప్పుకుంటూ పోతే చంద్రబాబు నాయుడు ప్రజల్ని మోసం చేయడం కొత్త కాదని ఐతే సరైన మొనగాడు మగాడు జగన్మోహన్ రెడ్డి ని ఎదుర్కోవటం మూడు పార్టీల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వల్ల కాదని ఎన్ని కేసులు పెట్టినా,ఎలాంటి అడ్డంకులు సృష్టించిన, జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఎటువంటి కార్యక్రమములోనైనా పాల్గొని ప్రజల పక్షాన పోరాడుతామని ముక్తకంఠంతో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు,గుంటూరి పెద్దిరాజు, కర్రీ గౌరీ సుభాషిని రెడ్డి, పెనుమంత్ర ఎంపీపీ కర్రీ వెంకటనారాయణ రెడ్డి( వాసు) పోడూరు మండల కన్వీనర్ పిల్లి నాగన్న,పోతిమూడి రామచంద్రారావు, చింతపల్లి గురు ప్రసాద్, పులిదిండి వెంకటేశ్వరరావు, సర్పంచ్ జక్కం చెట్టు చంటి, సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ రామన వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# నట నా విస్వరూపం ఎస్.వి.ఆర్:

## వేముల హజారత్తయ్య గుప్తా



**గాంధీనగర్ జులై 18 మనం న్యూస్ :** నటనకు బహు విధ రూప సొగసులద్దిన విశ్వ నట చక్రవర్తి, మోములో వెంట వెంటనే ఎన్నో భావాలు పలికించి ప్రపంచ ప్రఖ్యాతి పొందిన రచయిత, నటుడు, దర్శకుడు ఎస్ వి రంగా రావు అని, 3 జూలై 1918 న నూజివీడు లో జన్మించి, 18/7/1974 న మద్రాస్ లో పరమ పరమపదించిన నట శిఖరం, నటనతోపాటు దర్శకత్వ ప్రతిభ కు ఉత్తమ చిత్రాలకు నంది పురస్కారాలు సైతం అందుకున్న ప్రజ్ఞాశాలి అని, తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ చిత్రాల్లో తనకు తానే సాటి అని నిరూపించుకున్నారని సామర్ల వెంకట రంగా రావు అని,సదా చిరస్మరణీయ వ్యక్తి అని రాష్ట్ర నటీ నట నాట్య వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మరియు ప్రముఖ సామాజిక వేత్త డా ?? వేముల హజరత్తయ్య గుప్తా కొనియాడారు. శుక్రవారం ఉదయం తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రాంగణం లో ఉన్న ఎస్ వి ఆర్ విగ్రహం వద్ద ఆయన 52 వ వర్ధంతి సందర్భంగా కళామంజరి సాంస్కృతిక సేవా సంస్థ,ఎస్ వీ ఆర్ సేవా సంఘం సి. రామమోహన రావు కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ పి బిల్డింగ్స్ అండ్ అదర్ కనస్ట్రక్షన్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా నియమితులైన గొట్టుముక్కల రఘు రామ రాజు ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళామంజరి నరసింహా రావు,బడే ధర్మారావు, హరగోపాల్, బి జే పి. నాయకులు గణేష్, నవనీతం సాంబశివరావు, మార్కండేయ రాజు, బొగ్గవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చదరంగా శిక్షణా తరగతులు

## అంతర్జాతీయ చదరంగ దినోత్సవం సందర్భంగా శ్రీ హంస చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత చదరంగ శిక్షణ తరగతులు ప్రారంభం




**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 18(మనం న్యూస్) :** ఈ నెల 20వ తేదీన జరగబోయే ఇంటర్నేషనల్ చెస్ డే సందర్భంగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా చదరంగంలో మక్కువ ఉండి చెస్ నేర్చుకోవడానికి ఆర్థికంగా వెనుకబడిన పేద పిల్లలకు మరియు అనాథ పిల్లలను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం తలపెట్టి సదరు కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు చదరంగం పై ముక్కువ ఉన్న పేద పిల్లలను గుర్తించి స్కూల్ హెడ్ మాస్టర్ సోమశేఖర్ వ్యాయామ ఉపాధ్యాయులు పెద్దింటి శ్రీనివాస్ గడ్డి నాగేశ్వరావు ధారావత్తు గాంధీ సమక్షంలో శ్రీ హంస చెస్ అకాడమీ జంగారెడ్డిగూడెం వారి ఆధ్వర్యంలో ఉచితముగా చెస్ బోర్డులను ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా హై స్కూల్ హెడ్ మాస్టర్ మాట్లాడుతూ ఇలాంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని చేపట్టిన ఆంధ్ర చెస్ అసోసియేషన్ అభినందనలు తెలిపియున్నారు శ్రీ హంస అకాడమీ కోచ్ కన్నా సూర్య నాగేశ్వరావు మాట్లాడుతూ చదరంగంపై మక్కువ ఉండి ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆదేశాల మేరకు మా అకాడమీ తరుపున చదరంగంలో ఉచిత శిక్షణ ఇస్తామని మక్కువ ఉన్నవారు మా అకాడమీ నందు సంప్రదించగలరని తెలిపి అదేవిధంగా నేర్చుకోవడం వల్ల పిల్లల మేధోశక్తి అభివృద్ధి చెందుతుందని చెస్ ఆడటం వల్ల కలిగే ప్రయోజనాలను పిల్లలకు తెలిపియున్నారు

# ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంట పొలాలకు నీటి ఎద్దడి ఎందుకు వస్తుంది

## రైతుల ప్రశ్న







**ఆచంట, జూలై 18 మనం న్యూస్.:** ఆచంట నియోజకవర్గం లో వశిష్ట గోదావరి సమీపంలో ఉన్న పంట పొలాలకు నీటి ఎద్దడి వస్తుందంటే కౌలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఆచంట నియోజవర్గ పరిధిలో ప్రతి పల్లెకు నీటి ఎద్దడి ఏర్పడుతుంది అంటే భూస్వాముల పొలాలకు చెరువులకు నీరు తరలించడం వల్లే నీటి ఎద్దడి ఏర్పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో నైనా నీటి ఎద్దడి లేకుండా చూడాలని స్థానిక నాయకులు ఈ సమస్యపై దృష్టి సారించి పరిష్కారం చేపడితే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో అధిక దిగుబడులు సాధిస్తామని ఆశాభావం రైతులు వ్యక్తం చేశారు.

# డిజిటల్ ట్విన్స్ శక్తిని వెలుగులోకి తీసుకువచ్చిన బెంట్లీ సిస్టమ్స్ ఇన్నోవేషన్ డే

**గాంధీనగర్ జులై 18 మనం న్యూస్:** మౌలిక సదుపాయాల ఇంజనీరింగ్ సాఫ్ట్వేర్ కంపెనీ అయిన బెంట్లీ సిస్టమ్స్ ఇన్కార్పొరేటెడ్. తమ ఇన్నోవేషన్ డే హైదరాబాద్ను ఈ నెల 17న విజయవంతంగా నిర్వహించింది. ఒక రోజుపాటు జరిగిన ఈ కార్యక్రమం, ప్రభుత్వ సంస్థలు, ఇంజనీరింగ్ సంస్థలు, మౌలిక సదుపాయాల కన్సల్టెన్సీల నుండి సీనియర్ నాయకులను ఒకచోట చేర్చడంతో పాటుగా డిజిటల్ ట్విన్స్ , ఓపెన్, ఇంటిగ్రేటెడ్ డిజిటల్ డెలివరీ వంటివి భారతదేశం మౌలిక సదుపాయాలను రూపొందించే, నిర్మించే, నిర్వహించే విధానాన్ని ఎలా మారుస్తున్నాయో అన్వేషించే అవకాశం కల్పించింది. రవాణా, నీటి మౌలిక సదుపాయాలలో బెంట్లీ యొక్క పరిశ్రమ






ప్రముఖ సామర్థ్యాలపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. వాస్తవ సమయంలో నిర్ణయం తీసుకోవడం, కార్యాచరణ స్థిరత్వం, దీర్ఘకాలిక సస్టైనబిలిటీని ఎలా అనుమతిస్తుందనేది డిజిటల్ ట్విన్ టెక్నాలజీ చూపించింది. ఆటోమేషన్, ఏఐ ఇంటిగ్రేషన్, జియోస్పేషియల్ ఇంటెలిజెన్స్ , సహకార డిజిటల్ వర్క్ఫ్లోల ద్వారా మౌలిక సదుపాయాల వాటాదారులు తమ డిజిటల్ పరిపక్వతను వేగవంతం చేయడంలో సహాయపడటానికి బెంట్లీ యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో బెంట్లీ సిస్టమ్స్ దక్షిణాసియా ప్రాంతీయ కార్యనిర్వాహకుడు కమలకన్నన్ తిరువాడి, బెంట్లీలో సొల్యూషన్ ఆర్కిటెక్ట్ అభిషేక్ సిన్హా తదితరులు ప్రసంగించారు.

# ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ.....

## తనిఖీలో పట్టుబడ్డ లక్ష్మీ రాఘవేంద్ర ఆగ్రో కెమికల్ దుకాణం.



**ఆచంట జూలై 18 మనం న్యూస్ :** ఆచంట మండల పరిధిలో ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాల్లో వ్యవసాయ శాఖ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలలో భాగంగా ఆచంట మండల పరిధిలో కొడమంచిలి గ్రామంలో లక్ష్మీ రాఘవేంద్ర ఆగ్రో కెమికల్స్ దుకాణంలో మూడు లక్షల 67 వేల 62 రూపాయలు విలువగల బయో స్టిములెంట్స్ ఎరువులకు సరైన రికార్డులు లేవని విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గుర్తించారు అమెండ్మెంట్స్ పూర్తయ్యే వరకు సంబంధిత ఎరువులను విక్రయించరాదని వ్యవసాయ అధికారులు ఆదేశాలు జారీ చేశారు ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ బుల్లిబాబు విజిలెన్స్ మరియు టెన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ మండల వ్యవసాయ అధికారి బి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు



**తాళ్లపూడి, 18 జూన్ (మనం న్యూస్ ):** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట పంచాయితీలోని సూరయ్యపేటలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు. ఈ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు తెలియజేసి, త్వరలో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. డోర్ టు డోర్ తిరుగుతూ వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొటారు వెంకట్రావు, కూచిపూడి గణపతి, కవల రామాంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఇస్తున్నాం నూరు శాతం బడి భోజనం చేయాల్సిందే

## ఎం డి ఎం ఎస్ సమన్వయకర్త . కె కృష్ణారావు.

**పాలకొల్లు, జూలై 18,మనం ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పోషక విలువలతో కూడిన రోజువారీ మెనూతోపాటు వారానికి ఐదు కోడిగుడ్లు,మూడు రోజులు చిక్కి లు, మూడు రోజులు చిక్కిలతో పాటు రుచికరమైన పోషక విలువలు కల సన్నబియ్యం ఇస్తుందని పాఠశాలకు హాజరైన అందరు విద్యార్థులు బడి భోజనం చేయాలని మధ్యాహ్న భోజన మరియు పాఠశాల పారిశుద్ధ్య జిల్లా సమన్వయకర్త కె. కృష్ణారావు అన్నారు. పాలకొల్లు పట్టణంలోని కొత్తపేట స్పెషల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను కృష్ణారావు ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన తయారీ బియ్యం గుడ్లు, చిక్కిలు, రాగిజావ నిల్వలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. మంచినీటి ఫిల్టర్ రిపేర్ చేయించాలని న్యూట్రి గార్డెన్ లో కూరగాయలు ఆకుకూరలు పండించాలని ఇందు నిమిత్తం బడి తోట ఉన్న పాఠశాలకు సంవత్సరానికి 5 వేల రూపాయలు ఇస్తుందని కృష్ణారావు తెలియచేశారు.విద్యార్థులందరూ యూనిఫామ్,బెల్ట్,బ్యాగ్,షూ తో పాఠశాలకు రావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్రాంత్ విజయ్ జి.వి.ఎస్.వి.ఆర్.ఎం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భవాని ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలకు అడ్డేలేదా..?

**నిబంధనలకు పాతరెస్తున్న భవన నిర్మాణ దారులు**

**మామూళ్ల మత్తులో ప్లానింగ్ విభాగం**

**అక్రమ వసూళ్లపైనే అధికారులు, సిబ్బంది దృష్టి**

**అడ్డగోలు నిర్మాణాలు అడ్డుకునేదెవరు..?**

**సర్వత్రా విమర్శలెదుర్కొంటున్న టౌన్ ప్లానింగ్ విభాగం**

**మున్సిపల్ కార్పొరేషన్ కు ఆదాయానికి గండి**

*నగర పాలక సంస్థలోని ప్రణాళికా విభాగంలో అంతర్లీనంగా ఉన్న ఆదాయ వనరులు పక్కదోవ పడుతున్నాయి. అధికారులు, సిబ్బందితోపాటు సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు చేతివాటం ప్రదర్శించడంతో కార్పొరేషన్ ఆదాయానికి గండి పడుతోంది. ప్రధానంగా భవన నిర్మాణ అనుమతుల రుసుం, ప్రకటనల పన్ను, అక్రమ నిర్మాణాల రుసుము వసూళ్లలో నిర్లక్ష్యం, చేతివాటం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.*

**రాజమహేంద్రవరం, జూలై 18, మనం న్యూస్** : నగర పాలక కార్యాలయంలోని పట్టణ ప్రణాళికా విభాగంలో అవినీతి పెచ్చుమీరింది. పాలన పూర్తిగా గాడి తప్పడంతో ఇక్కడి సిబ్బంది అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. నగరంలో వెలుస్తున్న అనధికారిక నిర్మాణాలే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. నగర పాలక సంస్థ పరిధిలోని అనధికార భవన నిర్మాణాలు భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇలాంటి భవనాలే ప్లానింగ్ విభాగంలోని అధికారులు, సిబ్బందిగా వరంగా మారాయి. ప్లానింగ్ సెక్రటరీల నుంచి ఉన్నతాధికారుల వరకు మామూళ్లు వెళుతున్న కారణంగా అనుమతి తీసుకోకుండా నిరభ్యంతరంగా నిర్మిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

**అధికారుల అన్నదండ్రతోనే అక్రమ నిర్మాణం..**

ఉన్నతాధికారుల అండదండలతో కొందరు ఉద్యోగులు, సిబ్బంది ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. అడిగినంత డబ్బు ఇచ్చిన వారికి మాత్రమే అనుమతులు మంజూరు చేస్తున్నారు. ఇవ్వని వారి భవనాల దగ్గరకు వెళ్లి దౌర్జన్యంగా నిర్మాణాలను కూల్చేస్తామంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారు.

**ప్లానింగ్ సెక్రటరీల హవా...**

సీఎం జగనమోహనరెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారు. అయితే సచివాలయంలో 11 శాఖలకు సంబంధించి సెక్రటరీలు ఉంటారు. ఇందులో పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ప్లానింగ్ సెక్రటరీ ఉంటారు. ఈ క్రమంలో కొందరు అధికారులు ప్లానింగ్ సెక్రటరీలను అడ్డం పెట్టుకుని డబ్బులు వసూలు చేస్తున్నారు. వార్డు పరిధిలో జరుగుతున్న నూతన భవన నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదికలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు పంపాలి. సచివాలయ వ్యవస్థ రాకముందు నూతన భవన నిర్మాణానికి అనుమతులు కావాలంటే మీసేవలో దరఖాస్తు చేసుకునే వారు. ప్రస్తుతం సచివాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న తరువాత ప్లానింగ్ సెక్రటరీ అందుకు సంబంధించిన పత్రాలను అప్‌లోడ్ చేసి స్థలాన్ని పరిశీలించిన అనంతరం బిల్డింగ్ ఇనస్పెక్టర్/అసిస్టెంట్ సిటీ ప్లానర్‌కు నివేదికలను పంపుతారు. ఈ తతంగమంతా పూర్తి కావాలంటే కనీసం నెల రోజులు పడుతుంది. అయితే దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధించి వారి స్థలంలో ఏవైనా లోపాలు ఉంటే అధికారులు ప్లానింగ్ సెక్రటరీల ద్వారా స్థల యజమానికి సమాచారం చేరవేస్తారు. ఎంతోకంత ముట్టజెప్పాలని, లేని పక్షంలో అనుమతి నిరాకరిస్తారని భయపడిస్తారు. దీంతో కొందరు స్థల యజమానులు డబ్బులు ముట్టజెప్పి తమ పనులు చేయించుకుంటున్నారు.

**అదుపు తప్పుతున్న ప్రణాళిక:**

మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న పట్టణ ప్రణాళిక విభాగం అదుపు తప్పుతోంది. ఆదాయం అనుకున్న




స్థాయిలో పెరగడం లేదు. అక్రమాలు నిరోధించి పారదర్శకత పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఆక్రమణలు, అనధికార నిర్మాణాలను చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనధికార నిర్మాణాలు చేపడుతున్న స్థల యజమానులు ఇచ్చే మామూళ్లకు కక్కుర్తి పడి కార్పొరేషన్‌కు వచ్చే ఆదాయానికి గండికొడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**గోకవరం బస్టాండ్ వెనుక అక్రమ నిర్మాణం..**

గోకవరం బస్టాండ్ వెనుక గాంధీ బొమ్మ సర్కిల్ వద్ద 80 అడుగుల రోడ్డును ఆనుకుని ఎటువంటి సెట్ బ్యాక్, సిల్ట్ అండ్ గ్రౌండ్ ఫ్లోర్ ఏమీ వదలకుండా అక్రమ నిర్మాణం కొనసాగు తున్నప్పటికీ సంబంధిత ప్లానింగ్ సెక్రటరీ పట్టించుకోకపోవడం పట్ల పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 80 అడుగుల రోడ్డును అనుకొని నిర్మాణం చేపట్టినట్లయితే రోడ్డు వైపున కనీసం 6 అడుగులు వదిలి నిర్మాణం చేసుకోవాల్సి ఉండగా ఒక్క అడుగు జాగా కూడా వదలకుండా తనకున్న ప్రదేశంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణం చేపట్టారు. నిరంతరం రద్దీగల రోడ్డు, మలుపు ప్రదేశం కావడంతో రేపటి రోజున పలు ప్రమాదాలకు దారి తీస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

**కార్పొరేషన్ కు కూతవేటు దూరంలోనే...**

ఈ అక్రమ భవన నిర్మాణం రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కు కూతవేటు దూరంలోనే ఉండటం దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల భారీగానే ముడుపులు అంది ఉంటాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

# రెండు కోట్ల 68 లక్షల పనులకు శ్రీకారం





**తాళ్లపూడి, 18 జూన్ (మనం న్యూస్ )** : కేంద్రం లో గాని మన ఆంధ్రా లో కానీ ఎన్డీయే ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ప్రజల కోసమే పని చేస్తున్నాయని రాజమహేంద్ర వరం ఎంపీ పురంధరేశ్వరి పేర్కొన్నారు. తాళ్లపూడి మండలం లో వివిధ అభివృద్ధి పనులకు భూమి పుజా కార్యక్రమాల్లో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల ముందు చెపినట్లే కేంద్రం లో ఎన్డీయే కూటమి, ఆంధ్రాలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాలు ప్రజల కోసమే డబుల్ ఇంజన్ స్పీడ్ తో పని చేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. గత ప్రభుత్వం వల్ల ఏపి అభివృద్ధి లో వెనక్కి పోయిందని, కేంద్రం లోను, రాష్ట్రం లోని ఎన్డీయే అధికారం లో ఉన్నందునే సూపరిపాలనకు అవకాశం కలుగుతోందని, ధైర్యంగా ప్రజల్లోకి వెళ్ళి చేసిన అభివృద్ధి చెపుకోగల పరిస్థితి లో ఉన్నామన్నారు. ఏ.పి కి కేంద్రం ఈ సంవత్సర కాలం లో ఎన్నో నిధులు ఇచ్చిందని అన్నారు. అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్లు, హడ్కో ప్రాజెక్ట్ లకు 11 వేల కోట్లు, పోకవరం కి 12 వేల 500 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ కి17 వేల 400కొట్లు మంజూరు చేసిందన్నారు. ఇది కాక రూరల్ ఎంప్లాయిమెంట్ అఫ్ అక్ట్ క్రింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఎప్పటి కపుడు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తున్నామని అన్నారు. సుపరిపాలన అంది స్తోన్న ఎన్డీయే కూటమి ని ప్రజలంతా ఆదరించాలని అన్నారు. తాళ్లపూడి మండలానికి వచ్చిన ఎంపీ పురంధరేశ్వరి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పద్మ ప్రసాద్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు లు మండలం లోని పెద్దెవం సీసీ రోడ్ మరియు డ్రైన్ నిర్మాణాలకు భూమిపూజ చేశారు. వేగేశ్వరపురం, అన్నదేవరపేట గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకం లో నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంక ల నిర్మాణాల కు భూమి పూజ చేశారు.

**2కోట్ల 68 లక్షల రూపాయల పనులకు శ్రీకారం చుట్టాము. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి**

తాళ్లపూడి మండలం లో ఎంపీ పురంధరేశ్వరి అద్వర్యంలో శుక్రవారం డ్రైన్ లు కానీ సీసీ రోడ్లు కానీ ఓవర్ హెడ్ ట్యాంక్ లు కానీ మొత్తం మీద 2కోట్ల 69 లక్షల రూపాలు విలువైన పనులు కు శ్రీకారం చుట్టామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కాగా ఇప్పటికే నియోజకవర్గం లో కొవ్వాడ కాలవ పూడిక తీత పనులు 10 లక్షల అంచనాలతో చేపట్టామని, గుర్రపు డెక్క తో ఇక్కడ ప్రజలకు ఇబ్బందులున్నాయని వాటిని నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంతమని రామకృష్ణ, గొరిజాల వెంకట ప్రసాదు , సూరపనేని చిన్ని, నామన పరమేశ్వరరావు, కైగాల శ్రీనివాస్, కోడి శంకరం, బిజెపి జిల్లా అధ్యక్షుడు పీక్కి నాగేంద్ర, బిజెపి మండలాధ్యక్షుడు ఇందుగుల రామ కృష్ణ, జనసేన గంటా కృష్ణ, ఆర్డీవో రాణీ సుస్మిత, ఆర్. డబ్ల్యూ.ఎస్ డీఈ పార్వతి, ఏ ఈ సూర్యాన్, తహసీల్దార్ లక్ష్మి లావణ్య , ఏ ఓ. రుచిత తదితర అధికారులు, కూటమి నాయకులు , అధికారులు పాల్గొన్నారు.




# రోడ్డు ఇలా ప్రయాణం ఎలా? ఇది తారు రోడ్డా మట్టి రోడ్డా?

**ప్రజలకు తప్పని ఇబ్బందులు ఇరిగేషన్ అధికారులు తీరుపై ప్రజలు ఆగ్రహం**

**పొంచి ఉన్న ప్రమాదం**

**కాట్రేనికోన జులై 18 మనం న్యూస్:** రోడ్డు కుంగిపోకుండా ఉండేందుకు గాను అభివృద్ధి పనులను చేపట్టెందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేస్తుంటే పనులు సక్రమంగా చేయించాల్సిన ఇరిగేషన్ అధికారులు అంతా కాంట్రాక్టర్ పై వదిలేసి నామ మాత్రం గా ఉండటం తో పనులు సక్రమంగా జరగక ప్రజలు, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.. ఉన్న నాలుకకు మందు వేస్తే కొండ నాలుక ఊడిపోయింది అన్న విధంగా ఉంది ప్రస్తుతం పరిస్థితి. వివరాలు లోకి వెళితే కాట్రేనికోన మండలం పల్లంకుర్రు పంచాయతీ పరిధిలోని బులా వారి మొండి సమీపంలో సత్తమ్మ చెట్టు సమీపంలో బొబ్బర్లంక -పల్లంకుర్రు ప్రధాన పంట కాలవకు రక్షణ గోడ నిర్మించే పనులను వేసవి కాలంలో చేపట్టారు. గోడ నిర్మాణం చేయడానికి కాలువ పక్కన మట్టి తొలగించడంతో ప్రక్కన ఉన్న పల్లంకుర్రు – బలుసుతిప్ప ఆర్ అండ్ బి రోడ్డు చాలా భాగం పంట కాలవ వైపు విరిగిపోయింది. దీనిని కొంత భాగం నల్ల మట్టి, కొత్త భాగం గ్రావెల్ తో పూడ్చడం జరిగింది. ప్రస్తుతం కురిసిన వర్షాలకు ఈ ప్రాంతం మొత్తం బురదగా మారిపోయింది. ఒకపక్క వాటర్ పైప్లైన్ కోసం తవ్వడం, మరోపక్క గోడ నిర్మాణం కోసం తవ్విన ప్రదేశంలో వేసిన మట్టి గ్రావెల్ వలన వాహనాలు వచ్చినట్లయితే వాహన దారులు జారిపోతున్నారు స్కూలు పిల్లలతో వెళ్లే బస్సులు ఆటోలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది.





గురువారం శుక్రవారం కురిసిన వర్షాలకు సత్తెమ్మ చెట్టు ఎదురుగా ఆర్ అండ్ బి రోడ్డు విరిగిపోయి కాలువలో పడిపోతుంది. ఈ ప్రదేశంలో గోడ నిర్మాణానికి వేసిన పిల్లర్ ఊసలు నీటిలో ఉన్నాయి. ఎవరైనా ప్రమాదవశాత్తు ఆ ప్రాంతంలో పడిపోతే జరగ రాని నష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతంలో రోడ్డు రోజు రోజుకు విరిగిపోతుంది. వేసవికాలంలో సకాలంలో పనులు పూర్తయ్యేలా చూడాల్సిన అధికారులు సక్రమంగా పట్టించుకోకపోవడంతో పనులు పూర్తి కాకపోవడంతో దిగువ ప్రాంతాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొన్నాయి. ఈ నిర్మాణం వలన ఈ ప్రాంతంలో రోడ్డు సక్రమంగా లేక అమలాపురం బలుసు తిప్ప బస్సును తాత్కాలికంగా నిలిపివేశారు దీంతో దిగువ ప్రాంతాల నుండి స్కూల్, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు మత్స్య ఉత్పత్తులను అమ్ముకునే మహిళలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తే ఇది తారు రోడ్డా లేక మట్టి రోడ్డా అనే అనుమానం కలగక మానదు ఒక వాహనం వస్తే మరొక వాహనం తప్పుకునే పరిస్థితి లేదు రోడ్డు మార్జిన్ పక్కకు వెళ్లినట్లయితే దిగుబడి పోయే పరిస్థితిలే ఉన్నాయి . ఇటీవల కాలంలో ఇక్కడ ఒక స్కూలుకు చెందిన బస్సు కూడా జారిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఏదో పనులు చేసాం తమ బాధ్యత తీరి పోయింది అన్నట్లు కాకుండా పల్లంకుర్రు దిగువన ఉన్న ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రదేశంలో రోడ్డును ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మించాలని, రోడ్డు విరిగిపోతున్న ప్రదేశంలో యుద్ధప్రాతి పదికన రక్షణ గోడను నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజల ప్రాణాలను ఇరిగేషన్ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. ఇది ఇలా వదిలేస్తే వచ్చేది వర్షాకాలం కావడంతో ఉన్న రోడ్డు కాస్త పంట కాలువలోకి విగిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విషయమై ఇరిగేషన్ అధికారి వివరణ కోసం ఫోన్ లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు

## తెదేపా కార్యాలయం లో జరిగిన సమావేశం లో పాల్గొన్న పరిశీలకుడు ఏకగ్రీవంగా పట్టణ వార్డు ఎన్నికలు





**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 18(మనం న్యూస్) :** స్థానిక పట్టణం లో శు క్రవారం 1వ నుండి 11వ వార్డుల వరకు పార్టీ సంస్థాగత ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కైకలూరు ఏ ఎం సి చైర్మన్ నియోజకవర్గం పరిశీలకుడు పెన్మెత్స త్రినాధరాజు పాల్గొన్నారు పట్టణంలో నాయకులు కార్యకర్తలు క్రమశిక్షణ గా ఉన్నారని వార్డు కమిటీలు ఏకగ్రీవంగా జరగడం సంతోషకరమని ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో నామినేట్ పదవులు కూడా ఏ విభేదాలు లేకుండా నాయకులు అందరూ కూర్చుని సమిష్టిగా నిర్ణయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు రాష్ట్ర బి.సి కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరావు కౌన్సిలర్ తెలగారపు జ్యోతి పరిమి సత్యనారాయణ మాజీ అధ్యక్షులు రావూరి కృష్ణపాతూరి అంబేద్కర్ పెనుమర్తి రామ్ కుమార్ మద్దిపాటి నాగేశ్వరావు బొబ్బర రాజ్ పాల్,చెరుకూరి శ్రీధర్ గుమ్మడి ప్రసాద్ అల్లూరి రామకృష్ణ షేక్ యాకుబ్ తూటికుంట దుర్గారావు కోనేటి చంటి నంగులూరి జగత్ కుమార్ గెడా సుబ్రహ్మణ్యం కంచర్ల బుల్లియ్య కొంచాడ ప్రసాద్ దుర్గేష్ తెలగారపు సాయి ఇతర 29 వార్డు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ తరలింపు పై దాడులు



**రాజమహేంద్రవరం రూరల్ జూలై 18 మనం ప్రతినిధి** : తూర్పు గోదావరి జిల్లా, కొండగుంటూరు గ్రామ పరిధిలో గల ప్రభుత్వ భూములలో సర్వే నెంబర్:642 నందు జరుగుచున్న అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై 18 వ తారీకు అనగా శుక్రవారం న జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి, డి .ఫణి భూషణ్ రెడ్డి గారు మరియు వారి క్షేత్ర స్థాయి సిబ్బంది,రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అధికారులు అక్రమ త్రవ్వకాలలో పాల్గొన్న ఒక టాటా హిటాచి పొక్లైన్ ను మరియు గ్రావెల్ లోడు కలిగిన మూడు టిప్పర్లను సీజ్ చేసి తదుపరి చర్యలు తీసుకొను పర్యంతం స్థానిక రెవెన్యూ అధికారి, కొండగుంటూరు వారికి స్వాధీనపరచడమైనది. అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు చేపట్టిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకొనబడతాయని అధికారులు తెలిపి యున్నారు. తనిఖీలో మైనింగ్ శాఖ అధికారులైన అసిస్టెంట్ జియోలజిస్ట్ జి.విఘ్నేశ్వరుడు, రాయల్టీ ఇన్స్పెక్టర్ డి.జ్యోతిర్మయి, టెక్నికల్ అసిస్టెంట్ కె.మనీషా మరియు రెవెన్యూ శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంభ, గ్రామ రెవెన్యూ అధికారి( కొండగుంటూరు) తదితరులు పాల్గొన్నారు.

## మురాయిస్తున్న ఆర్టీసీ బస్సులు




**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 18(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఏలూరు వైపు వెళుతూ జంగారెడ్డిగూడెం మండలం గుర్రాయిగూడెం సమీపంలో మురాయించింది బస్సు నిలిచిపోవడంతో ప్రయాణికులు రోడ్డుపై వేచి చూస్తున్నారు జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన బస్సులు తరచూ ఆగిపోతున్నాయని ప్రయాణికులు మండిపడుతున్నారు డిపోలో కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను నడిపించాలని కోరుతున్నారు ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని తగు సంస్థకు ప్రయాణికులు కోరుకుంటున్నారు

## గోదావరి వెస్టన్ డివిజన్, నిడదవోలు కార్యనిర్వాహక ఇంజినీర్ పి. సుబ్రమణ్యేశ్వర సస్పెన్షన్

**పాలకొల్లు, జూలై 18,మనం ప్రతి నిధి :** గోదావరి వెస్టన్ డివిజన్, నిడదవోలులో కార్యనిర్వాహక ఇంజినీర్‌గా పనిచేస్తున్న పి. సుబ్రమణ్యేశ్వర రావును విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం మరియు బాధ్యతల నిర్వహణలో వైఫల్యం కారణంగా జలవనరుల శాఖ సస్పెన్షన్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రబీ పంట అనంతరం , నిడదవోలు రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనుమతి ఇచ్చినా, క్రాస్ బండ్ ను కాలపరిమితి దాటినా తక్షణమే తొలగించకపోవడం మరియు కాకపర్రు రెగ్యులేటర్ గేట్ల వద్ద తుటికాడ ను తొలగించకపోవడం ఓ అండ్ ఎం నిధులు విడుదల చేసినప్పటికీ తగిన సమయంలో పనులు చేయకపోవడం వల్ల గోదావరి వెస్టన్ ప్రధాన కాలువ పరిధిలోని బ్యాంక్ కెనాల్ మరియు నిడదవోలు , నరసాపురం కు సంబంధించిన నియోజకవర్గాల్లో సాగు నీటి కొరత ఏర్పడింది. ఈ పరిణామాన్ని తీవ్రంగా పరిగణన లోకి తీసుకుని సదరు ఈఈ ని తక్షణమే సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సాగు నీటి నిర్వహణ అంశం లలో అధికారులు ఎటువంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించినా కూడా తక్షణం తీవ్రమైన క్రమశిక్షణా చర్యలుంటాయాని హెచ్చరించడం జరిగింది.

## మహిళా పారిశ్రామిక వేత్తలు గా తయారవ్వండి



**తాళ్లపూడి, 18 జూన్ (మనం న్యూస్ )** : ఆర్థికంగా ఎదగడానికి, ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు తో పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాల గురించి తాళ్లపూడి మండల వెలుగు ఏ.పి.ఎం మంగాయమ్మ అద్వర్యం లో సంబంధిత అధికారులు వివరించారు. తాళ్ళపూడి మండల మహిళా సమాఖ్య కార్యలయం నందు చిన్న తరహా పరిశ్రమలు చేస్తున్న వారికి, క్రొత్తగా వ్యాపారం చెయ్యాలనుకున్న వారికి జిల్లా లఘు పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ ఎస్.ఐ.డి.బి.ఐ నుండి శ్రీనివాస్, డి.ఆర్.డి.ఎ – సెర్ప్ డిపియం జనార్ధన్, ఎస్.బి.ఐ ప్రక్కిలంక మేనేజరు రాజు, యూనియన్ బంక్ ఆఫ్ ఇండియా తాళ్ళపూడి బ్రాంచ్ మేనేజరు నాగరాజు, బంక ఆఫ్ ఇండియా అన్న దేవరపేట మేనేజరు నాగరాజు, మండల సమాఖ్య సిబ్బంది సి.సి.లు, వి.ఓ.ఏలు, మండల సమాఖ్య ప్రతినిధులు, మండలంలోని అన్ని గ్రామాల నుండి మహిళా లబ్దిదారులు హాజరు కాగా, వారి వ్యాపార అభివృద్ధికి కావలసిన అనేక రకాలు యూనిట్లు పరిచయం చేసి అవగాహన కల్పించారు.

## శిలాఫలకం ఏర్పాట్లులో వివాదం






**తాళ్లపూడి, 18 జూన్ (మనం న్యూస్ ) :** తాళ్లపూడి మండలం లో ఎంపీ పురంధరేశ్వరి హాజరవుతున్న భూమి పూజ కార్యక్రమం సందర్భం గా ఏర్పాటు చేసిన (పైలాన్) శిలాఫలకం పై పేర్లు వేయించటం లో తప్పులు దొర్లాయని, ప్రోటోకాల్ కి సంబధం లేని టీడీపీ ద్వి సభ్య కమిటీ పేర్లతో పాటు మరో పారిశ్రామిక వేత్త పేరు వ్రాసారని, కొన్ని పోరబాట్ల ఉన్నయని, అధికారులు ప్రోటోకాల్ పాటించని విషయం పై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసి నట్లు పెద్దెవం గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామ కృష్ణ లు తెలిపారు. అలాగే పంచాయతీ లో తీర్మానం కూడా తీసుకోని పనులకు భూమి పూజ చేయటం పట్ల కూడా పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రోటోకాల్ కి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.

## కవిటంలో తాగునీరు సరఫరా పునరుద్ధరణ.

పైపులైన్ మరమతుల కారణంగానే తాగునీటి సమస్య

యుద్ధ ప్రతిపాతికనా తాగునీటి సమస్య పరిష్కారం



**పోడూరు జులై 18 మనం న్యూస్ :** పోడూరు మండలం కవిటం శివారు నల్లవెంకయ్య చెరువులో పైపులైను మరమ్మత్తుల కారణంగా గత రెండు రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడింది. దీంతో కాలనీవాసులు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో పలువురు ఆందోళన చేపట్టగా స్థానిక సర్పంచి సిహెచ్. పూర్ణిమ, పంచాయతీ కార్యదర్శి కే.కృష్ణవేణి మరమ్మత్తు పనులను శరవేగంగా పూర్తి చేసి శనివారం ఉదయం నుంచి తాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు.శుక్రవారం కాలనీవాసులు తాగునీటి ఇబ్బంది లేకుండా ట్యాంకుల సహాయంతో నీటిని అందించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కృష్ణవేణి మాట్లాడుతూ నల్ల వెంకయ్య చెరువు కాలనీలో మరమ్మతులు హుటా హుటిన పూర్తి చేసామని శనివారం నుండి యధాతధంగా నీరును అందించే ఏర్పాట్లు చేసామన్నారు. కాలనీవాసులు తాగునీటికి ఇబ్బంది ఉండదని, అధైర్య పడవద్దని ఆమె సూచించారు. శుక్రవారం సాయంత్రం తాగునీరు అందించేందుకు టిడిపి నాయకులు సహకరించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.కాగా యుద్ధ ప్రాతిపదికన గ్రామ సర్పంచ్ చుట్టుగుళ్ళ పూర్ణిమ, పంచాయతీ కార్యదర్శి కె కృష్ణవేణి త్రాగునీరు ట్యాంకుల ద్వారా అప్పటికప్పుడు ఏర్పాటు చేయడంతో నల్ల వెంకయ్య చెరువు ప్రజలుతమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

## శక్తి యాప్ పై విద్యార్ధులకు అవగాహన.. పవన్ కుమార్, పోలవరం ఎస్ఐ..



**పోలవరం, జూలై 18(మనం న్యూస్):** మండలంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహిళల రక్షణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ పై పోలవరం ఎస్ఐ పవన్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లైంగిక వేధింపులు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , ఆడపిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన పద్ధతులు తదితర అంశాలపై పాఠశాల విద్యార్థినిలకు ఎస్ ఐ పవన్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని , డ్రగ్స్ కు బానిస అయినా, ఈజీ మనీ కోసం జుదాలకు బెట్టింగ్ అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థులను హెచ్చరించారు. తోటి విద్యార్థులు పట్ల సమాజంలో మహిళల పట్ల మంచి నడవడికతో సోదర భావంతో మెలగాలని సూచించారు. ఈ మధ్యకాలంలో జూదాలకు, డ్రగ్స్ కు అలవాటు పడి పలువురు జీవితాలు నాశనం చేసుకున్న సంఘటనలు, మహిళలపై, బాలికలపై జరిగిన పలు ఆకృత్యాలను క్షుణ్ణంగా వివరించి విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పవన్ కుమార్ సూచించారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన క్రమశిక్షణ ప్రవర్తన ఉపాధ్యాయులు బోధిస్తే తమ పిల్లలు మానసిక స్థితి ఆలోచన విధానం వారి ప్రవర్తన, స్నేహితులు వంటి వాటిని తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షిస్తూ వారిని సక్రమమైన మార్గంలో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలు సమగ్రాభివృద్ధికి కృషి

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

-రూ. 147.40 లక్షల అంచనా వ్యయంతో నిడదవోలు మున్సిపాలిటీలోని 9, 10 వార్డుల పరిధిలో సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు మంత్రి కందుల దుర్గేష్ శంకుస్థాపన

-15వ ఆర్థిక సంఘం నిధులు రూ.99.50 లక్షలు, రుడా నిధులు రూ.47.90 లక్షలతో నిర్మాణ పనులు ప్రారంభం

-త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని మంత్రి దుర్గేష్ హామీ

-గడిచిన ఐదేళ్ల కాలంలో నిడదవోలు పట్టణ అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహించిన వైసీపీ

-అతి త్వరలోనే మరో రూ.2 కోట్లతో పట్టణాభివృద్ధి శాఖ నుండి నిధులు మంజూరు.. రుడా, ఇతరత్రా మరో రూ. 1 కోటి నిధులు మంజూరు అయ్యే అవకాశం

-త్వరలోనే నిడదవోలులో 100 పడకల ఆస్పత్రి, స్టేడియం ఏర్పాటు.. మాల్గుడి చెరువు అభివృద్ధి, దాని చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం.. పట్టణంలో సుందరీకరణకు పెద్దపీట వేస్తామన్న మంత్రి కందుల దుర్గేష్





**నిడదవోలు జూలై 19 మనం న్యూస్ :** నిడదవోలు పట్టణాభృద్ధి కోసం అన్నిచోట్ల నుండి నిధులు సమీకరించి సమగ్రాభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కందుల దుర్గేష్ అన్నారు. రూ. 147.40 లక్షల అంచనా వ్యయంతో నిడదవోలు మున్సిపాలిటీలోని 9, 10 వార్డుల పరిధిలో ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్ నుండి వయా రామదాసు స్ట్రీట్ మీదుగా వీక్లీ మార్కెట్ జంక్షన్ వరకు నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ పనులకు మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.99.50 లక్షలు, రుడా నిధులు రూ.47.90 లక్షలు వెచ్చించి చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఇవే కాకుండా మరో రూ.40 లక్షల నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మొత్తంగా త్వరలో రూ.1 కోటితో మరిన్ని పనులు చేపడతామన్నారు. అంతేగాక నిడదవోలు పట్టణానికి పురపాలక,పట్టణాభివృద్ధి శాఖామాత్యులు నారాయణ కోటి రూపాయలు మంజూరు చేస్తే, ఆ నిధులు సరిపోవని రూ.3 కోట్లు కేటాయించాలని కోరానన్నారు. ఆయన మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారని త్వరలోనే రూ.2 కోట్ల నిధులు నిడదవోలు పట్టణాభివృద్ధికి వస్తాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తాము ఏం చేస్తున్నాం, ఏం చేయబోతున్నాం అనే విషయాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామన్నారు. ఇదొక మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. ఇప్పటికే రుడా రూ.1 కోటి రూపాయలు నిధులు అందించిందని, ప్రస్తుతం మరో రూ.47.90 లక్షలు కేటాయించడం ద్వారా నూతనంగా రోడ్డు, డ్రైన్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. నిడదవోలు చాలా చిన్న పట్టణమైనప్పటికీ గతంలో చాలా వైభవంగా వెలుగొందిన పట్టణమని మంత్రి గుర్తుచేశారు. గడిచిన ఐదేళ్ల కాలంలో నిడదవోలు పట్టణ అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంతో పాటు నిడదవోలులో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందన్నారు. గతంలో ఎలాంటి అడ్మినిస్ట్రేషన్, ఆర్థిక అనుమతులు లేకుండా నిడదవోలు పట్టణంలో 100 పడకల ఆస్పత్రి చేపడుతామని కల్లబొల్లి కబుర్లు చెప్పి కొబ్బరికాయలు కొట్టారని నేటికీ అది కార్యరూపం దాల్చలేదని మంత్రి దుర్గేష్ అన్నారు. 100 పడకల ఆస్పత్రి నిర్మించాలంటే బిల్డింగ్ నిర్మాణం, ప్రధాన వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, స్టాఫ్ కు జీతాలు తదితర అన్ని అనుమతులు అవసరమవుతాయి.. ఆ అనుమతుల కోసం తాను సీఎం చంద్రబాబునాయుడు, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, హెల్త్ సెక్రటరీ కృష్ణబాబులతో మాట్లాడానన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో ఆర్థికపరమైన అనుమతులు ఇస్తామని సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. నిరాటంకంగా పనులు సాగేలా త్వరలోనే నిడదవోలులో 100 పడకల ఆస్పత్రిని నిర్మించే కార్యక్రమం చేపడతామన్నారు.

నిడదవోలు పట్టణంలో సరైన స్టేడియం లేదని, వాకింగ్ ట్రాక్ లేదని పలువురు తన దృష్టికి తీసుకువచ్చారని మంత్రి దుర్గేష్ తెలిపారు. గతంలో ఇవి నిర్మిస్తామని పైపైన మాటలు చెప్పారే తప్ప వాటికి సంబంధించిన సరైన పత్రాలేవీ లేవన్నారు. త్వరలోనే ప్రతి నియోజకవర్గానికి స్టేడియం అనే కార్యక్రమంలో భాగంగా నిడదవోలులో స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా మాల్గుడి చెరువును అభివృద్ధి చేసి దాని చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామన్నారు. పట్టణంలో సుందరీకరణకు పెద్దపీట వేస్తామన్నారు. బస్టాండ్ ఆధునికీకరిస్తామన్నారు. నిడదవోలు డిపో కు మేనేజర్ లేకపోతే రెండు మూడు రోజుల క్రిందటే నియమించేందుకు చర్యలు తీసుకున్నానన్నారు. విశాఖపట్నం, హైదరాబాద్ కు మరో సర్వీసు అవసరమని పట్టణ ప్రజలు కోరిన వెంటనే విశాఖపట్నానికి రెండో సర్వీసు ఏర్పాటు చేశామన్నారు. డిపోలో పాత బస్సులు ఉంటే నూతన బస్సులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలోనే హైదరాబాద్ కు లగ్జరీ బస్సు సర్వీస్ ను ఏర్పాటు చేయనున్నామన్నారు.

తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నియోజకవర్గ ప్రజలు తమ సమస్య ఏదైనా తన వాట్సాప్ కు సందేశం పంపిస్తే క్షణాల్లో సంబంధిత అధికారికి సమస్య పంపించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా సంవత్సరకాలంగా నిడదవోలులో అభివృద్ధి కనిపించడం లేదని విమర్శలు చేసిన వ్యక్తులెవరైతే ఉన్నారో వారు వీలైనంత త్వరగా కళ్లడాక్టర్ కు చూపించుకోవాలని సలహా ఇచ్చారు. ప్రజల్లో తిరిగితే ప్రజలు ఏం అనుకుంటున్నారో తెలుస్తుందని విమర్శలు చేసిన వారికి తెలిపారు. వినబడకపోతే ఈఎన్ టీ స్పెషలిస్ట్ కు చూపించుకోవాలని చురకలంటించారు.

కార్యక్రమం అనంతరం మెప్మా ఉద్యోగులకు నాలుగు నెలలుగా జీతాలు లేవని





మంత్రి దుర్గేష్ ను అభ్యర్థించగా వెంటనే స్పందించి సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి రెండు మూడు రోజుల్లో జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేగాక తహసిల్దార్ కార్యాలయం వేరే చోటుకి తరలివెళ్తుందన్న అపోహలకు చెక్ పెడుతూ నిడదవోలు పట్టణంలోనే ఎమ్మార్వో కార్యాలయం ఉంచాలని ఆర్డీవోకు సూచించారు. ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకువచ్చిన జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులను అభినందించారు. కార్యక్రమంలో రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ ఛైర్మన్ షేక్ వజీరుద్దీన్, పురపాలక సంఘం కౌన్సిలర్లు, జాయింట్ కలెక్టర్ చిన రాముడు, మున్సిపల్ కమిషనర్ టీఎల్ పీఎస్ఎస్ కృష్ణవేణి, ఆర్డీవో రాణి సుస్మిత, ఇతర అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రాన్ బెర్రీలను తినడం వల్ల ఎన్ని లాభాలు ఉన్నాయో తెలుసా..? ఖచ్చితంగా వీటిని రోజూ తినాలి..!

మనకు తినేందుకు అనేక రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో క్రాన్ బెర్రీలు కూడా ఒకటి. చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఈ పండ్లు మనకు దర్శనమిస్తాయి. అయితే మార్కెట్‌లో ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా లభించినా చాలా మంది ఈ పండ్లను అంతగా తినరు. ధర ఎక్కువ ఉంటాయన్న కారణం చేత ఈ పండ్లను చాలా మంది తినరు. కానీ క్రాన్‌బెర్రీలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ పండ్లను తింటే అనేక పోషకాలను పొందవచ్చు. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో క్రాన్ బెర్రీలు ఎంతగానో సహాయం చేస్తాయి. ఒక కప్పు క్రాన్ బెర్రీలను తింటే సుమారుగా 46 క్యాలరీల శక్తి లభిస్తుంది. ఈ పండ్లలో 87 శాతం నీరే ఉంటుంది. 12 గ్రాముల పిండి పదార్థాలు, 4 గ్రాముల ఫైబర్, 0.4 గ్రాముల ప్రోటీన్లు, 0.1 గ్రాము కొవ్వు ఉంటాయి. అలాగే విటమిన్లు సి, కె1, ఇ, బి1, బి2, బి3, బి6, మాంగనీస్, కాపర్, పొటాషియం, ఐరన్ తదితర పోషకాలు ఈ పండ్లలో సమృద్ధిగా ఉంటాయి.

మూత్రాశయ సమస్యలకు..

మూత్రాశయ సమస్యలు ఉన్నవారికి క్రాన్ బెర్రీలు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. మూత్రం ధారాళంగా వస్తుంది. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. క్రాన్ బెర్రీలను తినడం వల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. క్రాన్ బెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఆంథో సయనిన్స్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను సైతం నియంత్రణలో ఉంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

జీర్ణ వ్యవస్థకు..

క్రాన్ బెర్రీలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణాశయం, పేగుల క్యాన్సర్ రాకుండా అడ్డుకుంటుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలు రాకుండా చూస్తుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణాశయంలో ఉండే పురుగులు, ఇతర సూక్ష్మ క్రిములు సైతం నశిస్తాయి. క్రాన్ బెర్రీలలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. ఈ పండ్లలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. క్రాన్ బెర్రీలను తినడం వల్ల విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభించి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

నొప్పులు, వాపులకు..

క్రాన్ బెర్రీలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఏర్పడే వాపులు,



నొప్పులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ పండ్లను తింటే మెటబాలిక్ ప్రక్రియ మెరుగు పడుతుంది. క్యాలరీలు సరిగ్గా ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. క్రాన్ బెర్రీలను రోజుకు ఒక కప్పు మోతాదులో తినవచ్చు. వీటి జ్యూస్ అయితే రోజుకు 200 ఎంఎల్ మోతాదులో తాగాల్సి ఉంటుంది. మార్కెట్‌లో మనకు క్రాన్ బెర్రీలు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉంటున్నాయి. కనుక ఈ పండ్లను అయినా సరే తినవచ్చు. ఇలా క్రాన్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.